01ATP01F_01ATP01F.qxd 01-01-2025 PM 11:19 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 02 జనవరి 2025 పేజీలు : 04


# ఉరవకొండకు మరో 30 సంవత్సరాలు నీటి సమస్య రాకుండా చర్యలు

- గత ప్రభుత్వం డబ్బులు కేటాయించకుండా మాయా టెండర్లు పిలిచింది
- ఎవరు పనిచేసే నాయకులో ఎవరు ప్రచార నాయకులో ప్రజలకు తెలుసు
- నియోజకవర్గంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి పక్కా ప్రణాళిక
- ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్
- రూ.21.54 కోట్ల వ్యయంతో చేపట్టే జల్‌జీవన్ మిషన్ పనులను భూమిపూజ



ఉరవకొండ ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ డీఈఈ కార్యాలయ ఆవరణంలో భూమిపూజ చేస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, జనవరి 1 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణానికి మరో 30 సంవత్సరాల తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా పక్కా ప్రణాళికతో ముందుకెళుతున్నామని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఉరవకొండ పట్టణంలోని ఆర్‌డబ్ల్యూఎస్ఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయ ఆవరణంలో బుధవారం మంత్రి జల్ జీవన్ మిషన్ కింద 21,54,80,000 రూపాయల అంచనా వ్యయంతో ఉరవకొండ పట్టణంతోపాటు మండలంలోని 27 గ్రామాలకు తాగునీటి సరఫరా సదుపాయాన్ని 100శాతం ఎఫ్.హెచ్.టీ.సీలు, 55 ఎల్పీసీడీతో ఏర్పాటు చేసే (ఉదిరిపికొండ నుండి ఉరవకొండకు పైప్‌లైన్, సంప్ ఇతరత్రా పనులు) అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లాడుతూ పీఏబీఆర్ నుండి ఉదిరిపికొండకు నీటిని తెస్తున్నామని ఆ పైప్‌లైన్ పూర్తి అయిందని ఇప్పుడు ఉదిరిపికొండ నుండి ఉరవకొండ పట్టణానికి నీళ్లు తెస్తున్నామని దీంతో సమస్య చాలావరకు తీరుతుందన్నారు. పనులన్నీ పూర్తిచేసి ఉరవకొండ ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. రాష్ట్రానికి మంత్రినైనా నియోజకవర్గానికి కూలీగానే పనిచేస్తానన్నారు. మహిళలు, యువకులు, రైతులు వారి జీవితాల్లో వెలుగును నింపేందుకు నిరంతరం ప్రయత్నం కొనసాగుతుందన్నారు. గత ప్రభుత్వం ఒక్క పైసా కేటాయించకుండా మాయా టెండర్లు పిలిచిందన్న మంత్రి గత 5 సంవత్సరాల కాలంలో దేశంలోనే జల్ జీవన్ మిషన్‌లో అత్యంత తక్కువ నిధులు కేటాయించింది జగన్ నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మాత్రమేనని విమర్శించారు. గత ప్రభుత్వం నిధులు కేటాయించకుండా ఉత్తుత్తి టెండర్లు పిలవడంతో ఈ ప్రభుత్వం వాటిని రద్దు చేయడం జరిగిందని అయితే తాను ప్రత్యేక చొరవ తీసుకొని ఆర్థిక మంత్రిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనుమతి తీసుకొని టెండర్లకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ప్రచార యావ కల్గినటువంటి నాయకులు చాలా మంది ఉన్నారని మంత్రి పయ్యావుల కేశవ్ పని తక్కువ ప్రచారం ఎక్కువ చేసుకోవడం, మేమే తెచ్చాం, మేమే చేశాం అని చెప్పుకునేవారు గత ప్రభుత్వంలో ఉన్నారని ఎద్దేవా చేశారు. ఎవరు పనిచేసే నాయకులో, ఎవరు ప్రచారం చేసుకునే నాయకులో ప్రజలు గుర్తించారని అందుకే బ్రహ్మాండమైన గెలుపును ఇచ్చారని దాన్ని తాను పని చేసే వారికి కూలీ ఇచ్చారని నమ్ముతానన్నారు. ఉరవకొండ రుణం తీర్చుకోవడానికి మరింత ఎక్కువ పనిచేస్తానన్న మంత్రి తాగునీటి సమస్య ఒక్కరోజులో తీరేదికాదని గత ప్రభుత్వంలో ఐదేళ్ళు నిర్లక్ష్యం చేశారన్నారు. నింబగల్లు నుండి నీటి సరఫరాను మెరుగుపర్చామని చేయాల్సింది ఇంకా చాలా ఉందన్నారు. ఫిల్టర్ బెడ్లు పూర్తిగా పాడైపోయయని రాత్రికి రాత్రి మరమ్మతులు చేయడానికి వెళ్తే పూర్తిగా చెడిపోతాయని, ప్రత్యామ్నాయంగా వేరే నీళ్ళు తెచ్చిన తరువాత పాత ఫిల్టర్ బెడ్లను కదిలించాలన్నదే తమ ఉద్దేశమన్నారు. ఉరవకొండ పట్టణంతోపాటు ప్రతి గ్రామంలోనూ తాగునీటి సమస్య పరిష్కారానికి డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు తయారు చేస్తున్నామన్నారు. తాత్కాలికంగా నీటి సమస్య ఉన్న ఉరవకొండ, హావళిగి, వజ్రకరూరు, కొనకొండ్ల లాంటి ప్రధానమైన గ్రామాలల్లో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకొంటున్నామన్నారు. శాశ్వతంగా నియోజకవర్గంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రణాళిక తయారైన తరువాత అనుమతులు తీసుకొని పనులు ప్రారంభిస్తామని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు.

**అధికారులు ఏర్పాటు చేసిన భారీ కేక్ కట్ చేసిన మంత్రి:**

ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం ఆవరణంలో అధికారులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కట్ చేసి ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు మంత్రికు అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, జెడ్పీ సీఈఓ రామచంద్రరెడ్డి, డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ మురళీధర్ రావు, తహశీల్దార్ మహబూబ్‌బాషా, ఎంపీడీఓ రవిప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ అంజుమన్ సఫ్రీన్, పీఆర్ డీఈఈ మహమ్మద్ రసూల్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఐజయ్య ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఆనంద భరితంగా కొత్త సంవత్సర వేడుకలు

- నేతల ఇళ్ల వద్ద క్యూ కట్టిన అభిమానులు, నాయకులు - నేడు ప్రభుత్వ కార్యాలయాల్లో నూతన సంవత్సర వేడుకలు..?













**అనంతపురం, జనవరి 1 ప్రభాతవార్త బ్యూరో**

జిల్లా కేంద్రమైన అనంతపురంలో బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గుళ్ళ, గోపురాలు, చర్చిలు, ఇతర ప్రార్థన మందిరాలు, న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా తెల్లవారు జాము నుంచే ప్రత్యేక పూజల్లో ప్రజలు పాల్గొన్నారు. దీంతో గుళ్ల గోపురాలు, ఇతర ప్రార్థన మందిరాలు జనంతో కిటకిటలాడాయి. ఇదే సమయంలో తమ అభిమాన నాయకులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, నేతల ఇళ్ల వద్ద పార్టీ కార్యాలయాల్లోనూ క్యూ కట్టారు. దీంతో నేతల ఇళ్లు, పార్టీ కార్యాలయాలు జనంతో కిటకిటలా డాయి. జిల్లా కేంద్రమైన అనంతపురంలో మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపిలు అంబికా లక్ష్మినారా యణ, బికె. పార్థసారధి, మాజీ మంత్రి, రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత, మాజీ మంత్రి పరిటాల సునీత, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, మాజీ ఎమ్మెల్యేలు ప్రభాకర్‌చౌదరి, శమంతకమణి, టిడిపి జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, మాజీ మేయర్ స్వరూప తదితర టిడిపి నేతల ఇళ్లు, పార్టీ కార్యాలయాల వద్ద టిడిపి కార్యకర్తలు నాయకులు, అభిమానులు క్యూ కట్టి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా వైసీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మిగతా 4 లో...

# 100 మార్కులతో పరీక్ష రాస్తే..2..3.. మార్కులా

- ఆదర్శ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే
- శనివారం, సోమవారం రోజు కోడిగుడ్లు తినకుంటే శక్తి ఎలా వస్తుంది ఎమ్మెల్యే
- హాస్టల్ విద్యార్థులు ఆపార్ కోసం వెళ్లారంటారు.. హాజరు పట్టీలో హాజరు వేశారు
- ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల
- స్టాక్ పాయింట్ వారు బస్తా బియ్యానికి ఆరు కేజీలు తక్కువిస్తున్నారని ప్రిన్సిపాల్ ఎమ్మెల్యేకు మొర



సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు

**అగళి, జనవరి 1 ప్రభాతవార్త**

అగళి ఆదర్శ పాఠశాలను మంగళవారం ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కెజిబివి పాఠశాల తనిఖీకి వస్తారని చెప్పి సమాచారం అరకొరగా తెలియగా ఆదర్శ పాఠశాలకు ఆకస్మికంగా వెళ్లారు. ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం విద్యార్థులు 100 మార్కులకు పరీక్ష రాయగా వందరకు 2..3.. మార్కులు, 5..మార్కులు రావడంతో ఎమ్మెల్యే సీరియస్ అయ్యారు. ఏ, బి, సి, డిలు కూడా ఇంటర్ మిడియెట్ విద్యార్థులకు రాకుంటే ఎలా అని అధ్యాపకులను ప్రశ్నించారు. మధ్యాహ్న భోజనం తయారు చేస్తున్న ప్రదేశానికి వెళ్లి భోజనాన్ని పరిశీలించారు. హాస్టల్‌లో సైతం భోజనాన్ని పరిశీలించారు. భోజనం వండు ప్రదేశంలో అపరిశుభ్రంగా ఉండటంతో శుభ్రతగా ఉంచుకోవాలని ప్రిన్సిపాల్ జాఫర్‌కు మధ్యాహ్న భోజనం ఏజెన్సీ వారికి తెలిపారు. మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతగా వండి విద్యార్థులకు అందించాలన్నారు. ప్రభుత్వం వస్తువులను సక్రమంగా ఇస్తుంది కదా అని ప్రశ్నించగా అందుకు ప్రిన్సిపాల్ జాఫర్ ఒక బస్తా బియ్యానికి స్టాక్ పాయింట్ వారు 6-7 కెజిలు తక్కువగా ఇస్తున్నారని, ఇచ్చిన బియ్యంలో నూకలు తీసేస్తే ఉన్న బియ్యంతో వండి వారిస్తున్నామన్నారు. గత రెండు నెలల క్రితం మంజునాథ్ అనే మిడ్డేమీల్స్ ఏజెన్సీ తీసుకున్న అతను మాట్లాడుతూ.. ఒక్కో విద్యార్థికి 150 గ్రాముల బియ్యం ఇవ్వాల్సి ఉండగా ప్రిన్సిపాల్ 100 గ్రాములు ఇచ్చారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.

హాస్టల్‌లో విద్యార్థుల హాజరు పట్టీని పరిశీలించి ఉన్న విద్యార్థులకు, హాజరు పట్టీలో ఉన్న విద్యార్థులకు 40 నుంచి 50 తేడా ఉండటంతో ఎంఈఓ భాస్కర్‌ను ప్రిన్సిపాల్ జాఫర్‌ను, ఆదర్శ పాఠశాల వార్డెన్ వినోద, మిడ్డేమిల్స్ ఏజెన్సీ వారిని ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడుని, అటెండెన్స్ పుస్తకాలను రికార్డులను తీసుకుని మడకశిర గెస్ట్ హౌస్‌కు రావాలని ఎమ్మెల్యే ఆదేశించి వెళ్లారు. హుటాహుటిన రికార్డులను తీసుకుని, మడకశిర ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌కి వెళ్లారు. వీరి వెంట ఎంఈఓలు భాస్కర్, చంద్రశేఖర్‌నాయుడు, జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, క్లస్టర్ ఇన్‌చార్జ్ శివకుమార్, కోడిపల్లి రమేష్, డీలర్ రాజన్న, షౌకతలిఖాన్, రవికుమార్, సర్పంచు నరసింహమూర్తి తదితరులు ఉన్నారు.

# మెరుగైన విద్య, వైద్యం అందించండి..!

- యాడికి కేజీబీవీని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ - వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్న కలెక్టర్





కలెక్టర్ వినోద్‌కుమార్‌కు స్వాగతం పలుకుతున్న విద్యార్థినులు, వసతులపై ఎస్‌వోను విచారిస్తున్న కలెక్టర్ వినోద్ కుమార్

**యాడికి(తాడిపత్రి), జనవరి 1, ప్రభాతవార్త:**

స్థానిక కేజీబీవీలోని బాలికల ఉత్తమ ఫలితాల సాధనకు మెరుగైన విద్య, వైద్యం అందించాలని అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ అధికారులకు సూచించారు. యాడికి మండలం వేములపాడు కూడలిలో ఉన్న కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడి బాలికలకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని, విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాలని ఆయన స్థానిక అధికారులకు సూచించారు. దాతలు ఏర్పాటు చేసిన నీటి శుద్ధి కేంద్రాన్ని, మురుగునీటి సమస్యను, వంటగదుల పరిస్థితిని పరిశీలించారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. వైద్యులతో విద్యార్థినుల ఆరోగ్య స్థితిగతులపై ఆరా తీశారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై శ్రద్ధ చూపగలరని, నేర్చుకున్న అంశాలపై బృంద చర్చలు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఇక్కడి మురుగునీటి సమస్య పరిష్కారానికి రూ. 6.20 లక్షలు ఖర్చు అవుతుందనే అంచనాను అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా..కమ్యూనిటీ సోక్‌పిట్స్ కింద తీర్మానాన్ని చేపట్టి మండల నిధుల నుంచి ఖర్చు చేయాలని, లేదా గ్రామీణ నీటి సరఫరా విభాగం నుంచి నిధులు ఖర్చు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దీంతో దీర్ఘకాలిక దుర్గంధపు సమస్యకు పరిష్కారం లభించినట్లైందని విద్యార్థినులు, బోధనా సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. బాలికల ఆరోగ్యం, చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం యాడికి మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన తనిఖీచేశారు. కార్యాలయ నూతన భవన నిర్మాణాల పరిస్థితిని పరిశీలిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా విద్యాధికారి ప్రసాద్‌బాబు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి భ్రమరాంబదేవి, తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డి, వైద్యులు దేవరాజన్, అప్పయ్య, కేజీబీవీ ఎస్‌వో నిర్మల, వైద్య సిబ్బంది శ్రీనివాసులు, షబ్బీర్,లక్ష్మన్న,సుమతి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల ప్రతిభాపాటవాలను పరిశీలిస్తున్న కలెక్టర్

# ఆంజనేయస్వామిని దర్శించుకున్న మంత్రి పయ్యావుల కేశవ్



పూజల్లో పాల్గొన్న మంత్రి పయ్యావుల కేశవ్

**గుంతకల్లు, జనవరి 1 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి పయ్యావుల కేశవ్ బుధవారం ఉదయం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. మంగళవారం రాత్రి ఆయన నిద్ర చేసి ఉదయం నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు అర్చకులు మంత్రికి తీర్థప్రసాదాలతో పాటు స్వామివారి చిత్రపటం అందచేసి ఆశీర్వదించారు. రాష్ట్ర ప్రజలు ఈ ఏడాది సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, పాడిపంటలతో సంతోషంగా వుండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# అనంతపురం ఎమ్మెల్యే, పార్లమెంట్ సభ్యులకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షల వెల్లువ



నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు



**అనంతపురం అర్బన్, జనవరి 1 ప్రభాతవార్త**

అనంతపురం అర్బన్‌ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణకు డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి 20వ డివిజన్ ఇన్‌చార్జ్ డాక్టర్ పిఎం లక్ష్మి ప్రసాద్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేదగ్గుపాటివెంకటేశ్వర ప్రసాద్‌కు, అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణలకు వారి కార్యాలయంలోకలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్డీయే కూటమి నాయకులకు కార్యకర్తలకు ప్రజలందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలుతెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మిప్రసాద్ మాట్లాడుతూ.. ఉమ్మడి అనంతపురం జిల్లా టిడిపి నాయకులకు బిజెపి జనసేన నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఆధ్వర్యంలో పండ్లు, పూలమాల లు, గజమాలలతో సత్కరించి కేకులు కట్ చేసి పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. వచ్చిన వారందరినీ ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపి అంబికా లక్ష్మినారాయణ పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారన్నారు. ఈ వేడుకలకు టిడిపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో హాజరై తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతపురం ప్రజలందరికీ, రైతన్నలకు, సోదరీ సోదరీ మణులకు ఈ కొత్త సంవత్సరంలో సంతోషం, ఆరోగ్యం, శాంతి, అభివృద్ధి వెలుగులు నింపాలని కోరుకుంటున్నా నని డాక్టర్ లక్ష్మి ప్రసాద్ తెలిపారు. అనంతపురం ఎమ్మెల్యే, ఎంపిలకు తమ అభిమానం, మద్దతును చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో చెరుకుతోట పవన్‌కుమార్, సి.నాగరాజు, రాజేంద్ర, ఇమ్రాన్, నాగరాజు, చంద్ర తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

02ATP27_02ATP27.qxd 01-01-2025 PM 10:14 Page 1



# రాయలసీమకు నిఖర జలాలు కేటాయించండి

హిందూపురం టౌన్ జనవరి 01 ప్రభాతవార్త



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జలసాధన సమితి నాయకులు

రాయలసీమ ప్రాంతానికి నిఖర జలాలు కేటాయించాలని జలసాధన సమితి నాయకులు డిమాండ్ చేశారు బుధవారం హిందూపురం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు, ధనాపురం వెంకటరామిరెడ్డిలు మాట్లాడుతూ గోదావరి పెన్నా అనుసంధానం ప్రాజెక్టులు ఎవరి ప్రయోజనం కోసం చేపడుతున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు గోదావరి పెన్నా అనుసంధానానికి సంబంధించి నీటి రంగ నిపుణులు శ్రీరామ కృష్ణయ్య ఆధ్వర్యంలో దీర్ఘకాలంగా పనిచేసిన ఇంజనీరు కంభంపాటి పాపారావు గోదావరి పెన్నా అనసంధానానికి సంబంధించి 2017 వ సంవత్సరంలో నివేదిక సమర్పించారు ఆ ప్రతిపాదనలో పోలవరం నుండి గోదావరి జిలాలను తరలించి 132 టీఎంసీలను సాగర్ కుడి కాలువకు తరలించి అనంతరం ఆదా అయిన నీరుని 132 టీఎంసీల కృష్ణా జలాలను శ్రీశైలం నుండి రాయలసీమకు మళ్ళించవచ్చని నివేదికలో తెలిపారు కంభంపాటి పాపారావు నివేదిక మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకుని రాయలసీమకు నికర జలాలను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు

## నూతన సంవత్సరానికి గ్రీటింగులు, బొకేలు వద్దు మొక్కలే ముద్దు

మొక్కలు ఇచ్చి గ్రీట్ చేసిన సామాజిక కార్యకర్త బిఎంనాదల్

రాయదుర్గం రూరల్.జనవరి 1 ప్రభాతవార్త

పట్టణంలో బుధవారం ఉదయం సామాజిక కార్యకర్త బిఎం.నాదల్ ఆధ్వర్యంలో గ్రీటింగులు బొకేలు వద్దు.. మొక్కలే ముద్దు అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు గారి హరిత దుర్గం కార్యక్రమాన్ని నిర్వహించగా ఈమేరకు రాయదుర్గం సామాజిక కార్యకర్త బిఎం.నాదల్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు గారిని కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసి మొక్కను మరియు పుస్తకాలను అందజేశారు. పర్యావరణం కాపాడుకోవడం లో చెట్లయొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ, ప్రతివ్యక్తి తన జీవితకాలంలో 100 మొక్కలు నాటి మహావృక్షాలు చేయాలని, ఒక మొక్క మహావృక్షమై తన జీవితకాలంలో 50లక్షల విలువ చేసే ఆక్సిజన్ ని ఇస్తుందని, ప్రతిరోజు 400 లీటర్ల నీటి ఆవిరిని గాలిలో వదులుతుందని, మూడు కోట్ల 50 లక్షల మంది జీవరాసులకు ప్రాణవాయువులను ఇస్తుందని, మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని వారు పేర్కొన్నారు అనంతరం నాదల్ పట్టణంలో పలువురికి మరియు అధికారులకు మొక్కలు అందజేసి నూతన సంవత్సరానికి గ్రీటింగులు బొకేలు కాకుండా పచ్చని మొక్కలు మరియు పుస్తకాలు పెన్నులు ఇచ్చి గ్రీట్ చేయడం జరిగింది. రాయదుర్గం సామాజిక కార్యకర్త బి ఎం నాదల్ చేపట్టిన కార్యక్రమాన్ని పలువురు ప్రశంసించారు ఈ కార్యక్రమంలో మిత్రులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## వార్త క్యాలెండర్ ఆవిష్కరణ



వార్త క్యాలెండర్ ను ఆవిష్కరించిన వాల్మీకీ సంఘం అధ్యక్షులు బండి.

డి.హిరేహాళ్, జనవరి 01 ప్రభాతవార్త:

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకీ సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప వార్త నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. బుధవారం రాయదుర్గం పట్టణంలోని తన స్వగృహంలో ఆంగ్ల నూతన సంవత్సరం పురస్కరించుకొని ఆ సేవా సమితి ఉపాధ్యక్షుడు మలకన్న, కోశాధికారి బండి చంద్రశేఖర్, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, సభ్యులు బండి గొల్లనాగరాజు, ఆంజనేయులు,దేవేంద్రప్ప తదితరులతోకలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 నూతన సంవత్సరానికి సంబంధించి వర్తా జాతీయ దినపత్రిక క్యాలెండర్‌ను నా చేతుల మీదుగా ఆవిష్కరించడం చాలా సంతోషకరమైన విషయమని ఆయన ఆనందం వ్యక్తంచేశారు. అందులో నూతన సంవత్సరానికి సంబంధించిన మొదటి క్యాలెండర్‌ను ఆవిష్కరించడం చాలా సంతోషకరమని, వార్త యాజమాన్యంకు, సిబ్బందికి వార్తసంస్థలో పనిచేస్తున్న విలేకరులకు, వారికుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం వార్త ఇంచార్జీ కమలాక్షుడు, విలేఖరి తలారిమల్లయ్య, వాల్మీకీ సంక్షేమ సేవాసమితి సభ్యులు సిద్దలింగప్ప, అజయ్ టైలర్ రఘు, తిప్పేస్వామి, హనుమంతు, వెంకటేశులు, ముద్దుల రామంజి, పైతోట ముత్తప్ప, హనుమంతరాయుడు, మిత్రుడు సివిల్ సప్లై ఉద్యోగి గొల్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పయ్యావుల కేశవ్‌కు వేద ఆశీర్వచనాలు

అర్చకులతో కలిసి మంత్రిని కలసిన పెన్నహోబిలం ఆలయ ఈవో

ఉరవకొండ, జనవరి 1 ప్రభాతవార్త



ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ను ఆశీర్వదిస్తున్న అర్చకులు

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. నూతన సంవత్సర ఆరంభవేళ బుధవారం మంత్రిను మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల గ్రామంలోని ఆయన నివాస గృహంలో అర్చకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసిన ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు మంత్రికు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అర్చకులతో కలిసి శాలువా కప్పి సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందించగా అర్చకులు మంత్రిను వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ద్వారకనాథచార్యులు, బాలాజీ చార్యులు పాల్గొన్నారు.

## భీమా కోరేగావ్ యుద్ధమే బహుజనుల పోరాటాలకు స్ఫూర్తి

కంబదూరు, జనవరి 1 ప్రభాతవార్త

భీమా కోరేగావ్ యుద్ధ వీరుల త్యాగాలే బహుజనుల పోరాటాలకు స్ఫూర్తిదాయకమని ఎస్సీ, ఎస్టీ జేఏసి సంఘాలు పేర్కొన్నాయి. బుధవారం కంబదూరులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఎస్సీ, ఎస్టీ జేఏసి మండల ఉపాధ్యక్షుడు గోపాల్ ఆధ్వర్యంలో భీమా కోరేగావ్ 207వ విజయోత్సవం సందర్భంగా అమరులైన వారిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జేఏసి మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, నరసింహులు, సెక్రెటరీ బాలు, నాగరాజు, ప్రతాప్, సూరి, జయన్న, వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన లేపాక్షి ఆలయం

- లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు

లేపాక్షి, జనవరి 1 ప్రభాతవార్త



లేపాక్షి ఆలయంలో భక్తుల రద్దీ

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి శ్రీదుర్గా, వీరభద్రస్వామి దేవాలయం ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కొండూరు రామానందన్ ఆధ్వర్యంలో దుర్గాదేవి, వీరభద్రస్వాములకు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు అభిషేకాల అనంతరం దుర్గాదేవి, వీరభద్రస్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండే ఆంధ్ర, కర్ణాటకకు చెందిన భక్తులు వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం 10 గంటల సమయంలో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. దుర్గాదేవి, వీరభద్రస్వామి దర్శనానికి దాదాపు రెండు, మూడు గంటల సమయం పట్టింది. చైర్మన్ రామానందన్ వాలంటీర్లసహకారంతో సుదూర ప్రాంతాలనుండి వచ్చినభక్తులకు, పర్యాటకు లకు ఎలాంటిఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయానికి విచ్చేసినభక్తులకు భారీఎత్తున అన్నదానకార్యక్రమం నిర్వహించారు. అదేవి ధంగా వీరభద్రస్వామి ఆలయం ఆవరణలో లేపాక్షి పిహెచ్‌సి వైద్యాధికారి వెంకటచిరంజీవి ఆధ్వర్యంలో ఆలయంప్రాంగణంలో మెడికల్‌క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీచేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ నరేంద్ర ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



భక్తులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

## ఘనంగా వైకాపా మండల కన్వీనర్ జన్మదిన వేడుకలు

లేపాక్షి, జనవరి 1 ప్రభాతవార్త




కన్వీనర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వైకాపా నాయకులు

మండలంలోని చోళసముద్రం గ్రామంలో వైకాపా మండల కన్వీనర్ నారాయణస్వామి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైకాపా నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రతి గ్రామంలో బలంగా వుందన్నారు. రాబోయే ఎన్నికల్లో వైకాపా విజయం తథ్యమని వారు పేర్కొన్నారు. మండల కన్వీనర్ నారాయణస్వామి ఆధ్వర్యంలో పార్టీ మండలంలో మరింత బలపడుతుందని పేర్కొన్నారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపిపి లీలావతి, కోడిపల్లి సర్పంచు మంజునాథ్, లేపాక్షి సర్పంచు ఆదినారాయణ, కూతల శ్రీనివాసులు, పిసి మోహన్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తికోట నిర్మాణం అద్భుతం

గుత్తి, జనవరి 1 ప్రభాతవార్త



గుత్తికోటను ఇంగ్లాండ్ పర్యాటకులు సందర్శిస్తున్న దృశ్యం

అనేక రాజ వంశాల పాలన చవిచూసిన శత్రు దుర్భేద్యమైన గుత్తికోట నిర్మాణం అద్భుతమని ఇంగ్లాండ్ పర్యా టకులు కొనియాడా రు. గుత్తి మాల్టస్మిత్ మల్టీస్ పర్పస్ హైస్కూల్ ప్రిన్సిపాల్ మార్సడన్ సతీమణి అన్ని, వారి కూతురు ఎలిజిబెత్ భారతి, క్రిస్టఫర్‌లు ఇంగ్లాండ్ నుండి వచ్చి గుత్తికోటను సందర్శిం చారు. వీరికి గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్‌చౌదరి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన వారికి కోట విశేషాల గురించి వివరించారు. ఆంగ్లేయ సమాధులు, రాణిమహల్, గుర్రపుశాల, కారాగార ము, సభ వేదిక, తదితర నిర్మాణాల గురించి వారికి విశదీకరించారు. ఈ కార్యక్రమంలో గుత్తి కోట గైడ్ రమేష్, సమితి నాయకులు కృష్ణయ్య, బాబాసాహెబ్, శివకుమార్, దాదు, గౌస్, సిబ్బంది ఆంజనేయులు, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపిన బండి



ఎమ్మెల్యే కాలవకు శుభాకాంక్షలు తెలిపిన వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి.

డి.హీరేహాళ్, జనవరి 01 ప్రభాతవార్త:

రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులను రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి కిష్టప్ప కలుసుకొని ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. బుధవారం రాయదుర్గం పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథిగృహం ఆవరణంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర వేడుకల్లో వాల్మీకి సంఘం సేవా సమితి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మలకన్న, ఇతర సభ్యులతో కలిసి ఎమ్మెల్యేను సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ కొత్త సంవత్సరంలో మీకు మీ కుటుంబ సభ్యులకు అన్ని శుభాలే జరగాలని, రాయదుర్గం ప్రజలకు, రైతులకు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందిస్తూ పరిపాలన అందించాలని, వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులతో పాటు సభ్యులు కోరారు. ఆ సేవా సమితి ప్రధాన సలహాదారుడు తలారి రాజప్ప, మీడియా సలహాదారుడు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, రాయుడు, సభ్యులు అజయ్‌టైలర్ రఘు, సిద్దలింగప్ప, తిప్పేస్వామి, గుండా మేస్త్రీ మారెన్న, ఎర్రిస్వామి, హనుమంతు, మిత్రులు చిదానందప్ప తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువ





కాలవ శ్రీనివాసులకు శుభాకాంక్షలు తెలుపుతున్న తెదేపా నాయకులు. మెట్టు గోవిందరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న వైకాపా నాయకులు

రాయదుర్గం, జనవరి 01 ప్రభాతవార్త:



కాపు రామచంద్రారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు.

పట్టణంలో ఉన్న ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, అధికారులకు ఆయా పార్టీల నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథిగృహంలో ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులకు నూతన సంవత్సరం సందర్భంగా నియోజకవర్గంలోని పలువురు తెదేపా నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధశాఖల అధికారులు కాలవ శ్రీనివాసులకు పూలమాలలు, శాలువాలు,బుకేలతో నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలిపారు. ఈ సందర్భంగా కాలవ కేక్‌కట్‌చేసి మిటాయిలు తినిపిస్తూ వారితో అప్యాయంగా మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలలో అన్నింటా శుభాలు జరగుతాయని ఆశిస్తున్నామన్నారు. ప్రజలకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అలాగే పట్టణంలో మెట్టుస్వగృహంలో నియోజకవర్గంలోని వైయస్ఆర్‌సీపీ నాయకులు నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డికి పూలమాలలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశా రు. అదే విధంగా పాత వైయస్ఆర్‌సిపి పార్టీ కార్యాలయ ఆవరణంలో మాజీ ఎమ్మెల్యే, బిజెపి నాయకులు కాపు రామచంద్రారెడ్డికి పలువురు బిజెపి నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన నాయకులతో కలిసి కేక్‌కట్‌చేసి నాయకులకు తినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమాల్లో ఆయాపార్టీల నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కాపుకు శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీ నాయకుడు



మాజీ ఎమ్మెల్యే కాపుకు శుభాకాంక్షలు తెలుపుతున్న మైనార్టీ నాయకుడు ఖాసీంపీరా

డి.హీరేహాళ్, జనవరి 01 ప్రభాతవార్త:

2025ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డికి మైనార్టీ నాయకుడు ఖాసీంపీరా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం డి.హీరేహాళ్ మండల కేంద్రంకు చెందిన మైనార్టీ నాయకుడు రాయదుర్గం పట్టణం లో కాపును కలుసుకొని సన్మానించి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాపు కేక్‌కట్‌చేసి మైనార్టీ నాయకులతో పాటు పలువురికి కేక్ తినిపించారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కంబదూరు, జనవరి 1 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సి అండ్ ఐజి మిషన్ చర్చ్‌లో బుధవారం నూతన సంవత్సర వేడుకలను చర్చి పెద్దలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి ఒకరి కొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం చర్చి ఫాదర్ జేమ్స్ వాక్య సందేశాన్ని అందిస్తూ క్రైస్తవులు శాంతి మార్గంలో ప్రయాణించాలని తెలియజేశారు. పలు క్రీడా పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారికి సాయంత్రం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ దినకర్, జాయింట్ సెక్రెటరీ ప్రభుదాస్, ట్రెజరర్ జాన్ శాస్త్రి, జాయిన్ ట్రెజరర్ ఎస్.పాల్, డికెన్ బోర్డు దసభ్యులు విజయ్‌కుమార్, జాకొట్, జకర్య సంఘస్థులు పాల్గొన్నారు.

## స్వామివారికి వెండి కిరీటం అందజేత

ధర్మవరం రూరల్, జనవరి 1 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీనివాస్‌నగర్‌లో వెలసిన శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి ఆలయమునకు ఈనెల 10వ తేది నిర్వహించబడే వైకుంఠ ఏకాదశి వేడుకలు సందర్భంగా దాతలైన విశాలాక్షి, వజ్జల వెంకటరమణ బాబు అండ్ సన్స్ వారు స్వామివారికి వెండి కిరీటము, వక్షస్థల మహాలక్ష్మిలను స్వయంగా చేయించి, ఆలయ అధ్యక్షులు చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు రాజేష్, ఆచార్యులు దాతల పేరిటన పూజలు, అర్చనలు నిర్వహించి, ఘనంగా సత్కరించారు. దాతలు మాట్లాడుతూ.. దైవ సంకల్పం లేనిదే మానవ ప్రయత్నాలు విజయవంతం కావని తెలిపారు. తనవంతుగా స్వామివారికి ఇలా కిరీటం ఇవ్వడం తన పూర్వజన్మ సుకృతంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రశాంతి నిలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- వేడుకలలో పాల్గొన్న దేశ విదేశీ భక్తులు

- సత్యసాయి శతజయంతి లోగోను ఆవిష్కరించిన ట్రస్ట్ సభ్యులు

పుట్టపర్తి రూరల్ జనవరి 01 ప్రభాతవార్త.





ప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సత్యసాయి హయ్యర్ సెకండరీ పూర్వ విద్యార్థులు ప్రేమ బంధం పేరుతో గొప్ప సంగీత భక్తి గీతాలను ఆలపించారు. ఈ సందర్భంగా వారు ప్రదర్శించిన మెలి ఫ్యూస్ బ్యాండ్, వాయిద్యం ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి రాఘవేంద్ర మాట్లాడుతూ ఈ సంవత్సరం సాయి భక్తులకు ఒక మైలు రాయి లాంటిదని, సత్యసాయి శతజయంతి ఉత్సవాలు ఈ సంవత్సరంలోని రానున్నాయని తెలిపారు. తిరిగి సాయంత్రం సత్యసాయి మేనేజింగ్ ట్రస్ట్ ఆర్ జె రత్నాకర్, రేడియో సాయి డైరెక్టర్ సుందర్, సత్య సాయి గ్లోబల్ కాన్సిల్ చైర్మన్ చక్రవర్తి, సత్యసాయి సేవా సంస్థల ఆల్ ఇండియా అధ్యక్షులు నిమిషా పాండే లతో కలిసి మేనేజింగ్ ట్రస్ట్ ఏ ఆర్ సి రత్నాకర్ సత్యసాయి శత వర్ష జన్మ దినోత్సవ లోగోను, ప్రత్యేక జన్మదిన గీతాన్ని ఆవిష్కరించారు. అనంతరం పూర్వ విద్యార్థులు అద్భుతమైన నాటక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందలాదిమంది విదేశీ భక్తులతో పాటు సాయి విద్యార్థులు సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ సత్యసాయి శత జయంతి లోగోను ఆవిష్కరిస్తున్న ట్రస్ట్ సభ్యులుబ్రాస్ బ్రాండ్ వాయిస్తున్న సాయి విద్యార్థులు .

## కోలాహలంగా కొత్త సంవత్సర వేడుకలు



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..

హిందూపురం జనవరి 1 ప్రభాతవార్త

నూతన సంవత్సరం 2025 సందర్భంగా ముందు రోజు సాయంత్రం నుంచే హిందూపురం ప్రాంతంలో వేడుకలు ప్రారంభమయ్యాయి.



వైసీపీ కార్యాలయంలో..

డిసెంబర్ 31 రాత్రి వేళ పది గంటల తర్వాత సరైన కారణాలు లేకుండా ప్రజలు రోడ్ల పై సంచరించరాదని పోలీసుల ఆంక్షలు విధించడంతో అది విజయవంతమై ప్రశాంతంగా వారి వారి ప్రాంతాల్లో ప్రజలు వేడుకలు జరుపుకున్నారు. సిఅండ్ ఐజి మిషన్‌చర్చ్‌లో ఘనంగా వేడుకలు జరిగాయి. కాగా బుధవారం రాజకీయ పార్టీల కార్యాలయాలు, నాయకులు నివాసాలు కిటకిటలాడాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దీపిక వేణు రెడ్డి కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలుతో కోలాహల వాతావరణం నెలకొంది.వేణురెడ్డి కేక్‌కట్‌చేశారు.కార్యక్రమంలో కన్వీనర్ రాము, శ్రీరామరెడ్డి, మహిళావిభాగం జిల్లాఅధ్యక్షురాలునాగమణి, కౌన్సిలర్లు అసిఫ్ తదితరులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్యే బాలకృష్ణ క్యాంప్ కార్యాలయం వద్ద కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్ప, పట్టణ అధ్యక్షులు రమేష్, మండల అధ్యక్షులు అశ్వర్థ రెడ్డి, సీనియర్ నాయకులు నెట్టప్ప, రాము మొదలగు వారు పాల్గొన్నారు.

## ఆర్‌డబ్ల్యుఎస్ కార్మికుల వేదన

-మూడు నెలలుగా అందని జీతాలు

-జీతాల జాప్యంతో అప్పుల పాలవ్వాల్సిన పరిస్థితి

-ప్రతి నెలా జీతాలు అందేటట్లు ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి

విడపనకల్లు, జనవరి 1 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీసత్యసాయి మంచినీటి చెరువులో పనిచేస్తున్న ఆర్‌డబ్ల్యుఎస్ (రూరల్ వాటర్ సప్లై) కార్మికులకు మూడు నెలలుగా జీతాలు అందక తీవ్ర ఆవేదనలో వున్నారు. తమ కష్టానికి తగిన ప్రతిఫలంగా ప్రతి నెలా జీతాలు అందుతాయన్న ఆశతో పనిచేస్తున్న తమకు జీతాలు బకాయి విషయంలో ఎదురవుతున్న సమస్యలతో తమ కుటుంబాలను పోషించడం కష్టంగా తయారైందని వారు వాపోతున్నారు. గత మూడు నెలలుగా జీతాలు అందకపోవడంతో తాము తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని పెరుగుతున్న నిత్యావసరాల ధరలతో కుటుంబపోషణ అసాధ్యంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నెలా క్రమంగా జీతాలు ఇవ్వాలని కోరుతున్నా జీతాల జాప్యంతో అప్పుల పాలవ్వాల్సిన పరిస్థితి వస్తోందని కార్మికులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నెలా జీతాలు అందుతాయన్న నమ్మకంతో పనిచేసే తమకు జీతాలు ఇవ్వడంలో జరుగుతున్న ఆలస్యం వల్ల కుటుంబపోషణ కష్టంగా మారిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేము నిరంతరం శ్రమిస్తాం మా కుటుంబాలను పోషించేందుకు ప్రాముఖ్యమైన జీతాలు సమయానికి అందకపోవడం విచారకరమని ప్రతినెలా జీతాలుఅందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం ఆర్‌డబ్ల్యుఎస్ విభాగానికి నిధులు మంజూరు చేయడంలో జాప్యం జరుగుతుండడంతో ఈ సమస్య ఉత్పన్నమవుతోందని కార్మికులు పేర్కొంటున్నారు. ప్రతి నెలా తమకు ఇచ్చే జీతాలు ఆలస్యం కావడంతో తమ రోజువారి అవసరాలు తీర్చుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. ఇలాంటి సమయంలో వారి ఆర్థిక పరిస్థితిని పట్టించుకుని జీతాలు సమయానికి అందేవిధంగా చర్యలు చేపట్టడం ప్రభుత్వం బాధ్యతగా వుండాలని మా కుటుంబాలను పోషించేందుకు ప్రతి నెలా జీతాలు అందేలా చర్యలు తీసకోవాలని అలాగే తమకు భరోసా కల్పించాలని కార్మికులు కోరుతున్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు గ్రామీణ ప్రాంత ప్రజలకు నీటి సరఫరా వంటి ముఖ్య సేవలను అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసరసేవలను అందిస్తున్న ఆర్‌డబ్ల్యుఎస్ కార్మికుల ఆవేదనకు ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కారం కోసం దశల వారిగా పటిష్ట చర్యలు చేపట్టాలని జీతాలు సమయానికి అందేలా ప్రత్యేక నిధులు విడుదలతో పాటు విధివిధానాలను మరింత పటిష్టం చేయడం అత్యవసరమని ఈ సమస్యపై సంబంధిత అధికారులు, ప్రభుత్వ ప్రతినిధులు స్పందించి త్వరితగతిన పరిష్కారం అందించాలని కార్మికులు ఆశిస్తున్నారు.

## వ్యక్తిపై జరిగిన హత్యాయత్నంపై కేసు నమోదు యుపిఎస్ సీఐ బి.మహానంది

ఉరవకొండ, జనవరి 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని మోపిడి గ్రామంలో మంగళవారం రాత్రి గ్రామానికి చెందిన ఎగ్గడి నారాయణస్వామి అనే వ్యక్తిపై జరిగిన హత్యాయత్నంపై కేసు నమోదు చేయడం జరిగిందని యుపిఎస్ సీఐ బి.మహానంది బుధవారం తెలిపారు. గ్రామానికి చెందిన మీనుగ వంశీ, మీనుగ ఓబన్న పాత విషయాలు మనసులో పెట్టుకుని ఎగ్గడి నారాయణస్వామిని చంపాలని గొడ్డలితో నరకగా నారాయణస్వామికి బలమైన గాయాలయ్యాయని తెలిపారు. ఈ విషయమై నారాయణస్వామి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మీనుగ వంశీ, మీనుగ ఓబన్నలపై హత్యా యత్నం కేసు నమోదు చేయడం సీఐ జరిగిందని తెలిపారు.

# జనజాతరను తలపించిన పరిటాల వారి నివాసం

## - నూతన సంవత్సరం వేళ శుభాకాంక్షలు వెల్లువ - జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి వచ్చిన అభిమానులు, కార్యకర్తలు - ఇటు వెంకటాపురం అటు అనంతపురంలో సందడి వాతావరణం


నూతన సంవత్సరం సందర్భంగా కేక్‌ను కట్ చేస్తున్న పరిటాల సునీత


పరిటాల సునీతకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు


పరిటాల ఘాట్ వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రామగిరి, జనవరి 1 ప్రభాతవార్త

నూతన సంవత్సరం సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత నివాసం జన జాతరను తలపించింది. రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి మండలం వెంకటాపురంలోని ఇంటితోపాటు అనంతపురంలోని క్యాంప్ కార్యాలయానికి వేలాదిగా జనం తరలిరావడంతో ఒక జాతరను తలపించింది. ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు ఆమె వెంకటాపురంలో అభిమానులు, కార్యకర్తలకు అందుబాటులో ఉన్నారు. ముందుగా నివాసంలో తర్వాత ఇలవేల్పు యల్లమ్మ అమ్మవారి దేవస్థానంలో అనంతరం పరిటాల ఘాట్ వద్ద నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాప్తాడు, ధర్మవరంతోపాటు జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు అభిమానులను ఆమె ఆప్యాయంగా పలకరించారు. ప్రతి ఒక్కరూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు పోటీపడ్డారు. నోట్‌పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, పూలహారాలు, బోకేలు, స్వీట్లు, పండ్లు, తీసుకొచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉదయం 11 గంటల నుంచి అనంతపురం నగరంలోని క్యాంపు కార్యాలయానికి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీగా తరలిరావడంతో అనంతపురంలోని క్యాంప్ కార్యాలయం జనసంద్రంగా మారింది. ప్రతి ఒక్కరిని ఆమె ఆప్యాయంగా పలకరిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వందలాదిగా తరలివచ్చిన అభిమానుల కోసం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నూతన సంవత్సరం వేళ జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఐదేళ్ల పాటుసాగిన విధ్వంస పాలన పోయి నూతన సంవత్సరం వేళ కూటమి ప్రభుత్వంలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. ఇప్పటికే ప్రజా శ్రేయస్సుకోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని, ఈ ఏడాది మరింత సంక్షేమం, అభివృద్ధి చూస్తారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో కూడా ఈ ఏడాది నుంచి అభివృద్ధి పరుగులీడుతుందని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# 2025 జాతీయ దినపత్రిక (వార్త) నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్


నూతన క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, పాత్రికేయులు

రాయదుర్గం, జనవరి 01 ప్రభాతవార్త:

అనాది కాలంగా ప్రజల సమస్యలపై అనునిత్యం వార్తలు ప్రచరిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న జాతీయ దినపత్రిక (వార్త) 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను బుధవారం ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్అండ్‌బి అథిది గృహంలో వార్త ఆర్‌సి ఇన్చార్జ్ కమలాక్షుడు, డి.హిరేహాళ్ విలేఖరి తలారి మల్లయ్యతో కలిసి నూతన సంవత్సర వ్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను చేరవేస్తూ వాటి పరిష్కారంకు కృషి చేస్తున్న పత్రిక వార్త దినపత్రిక అన్నారు. మునుముందు కూడా మరెన్నో కథనాలు ప్రచురించి మరింత ముందుకు దూసుకెళ్ళాలని ఆయన పేర్కొన్నారు. 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించడం చాలా సంతోషకరంగా ఉందని, అలాగే వార్త యాజమాన్యానికి, పాత్రికేయమిత్రులకు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్త దిన పత్రిక రాయదుర్గం రూంల్ విలేఖరి యర్రిస్వామి, వాల్మీకి సంఘం ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, సభ్యులు అజయ్ టైలర్ రఘు, తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రిని కలిసిన మాజీ సర్పంచు


మాజీ మంత్రి పెద్దిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్నమాజీ సర్పంచు రవికుమార్‌రెడ్డి

కదిరి, జనవరి 1 ప్రభాతవార్త

వైకాపా నేత మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని నల్లచెరువు మాజీ సర్పంచు రవికుమార్‌రెడ్డి తిరుపతిలో మంత్రి నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పార్టీ స్థితిగతులను, కార్యకర్తల సమస్యలను మంత్రి పెద్దిరెడ్డి, మాజీ సర్పంచు రవికుమార్‌తో అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల నాయకులు పోరెడ్డి వెంకటరెడ్డి, రమణారెడ్డి, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ ఆనంద్‌రెడ్డి, బందర్లపల్లి లక్ష్మిపతి, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

# రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఇంటి వద్ద కోలాహలం






రాప్తాడు, జనవరి 1 ప్రభాతవార్త

రాప్తాడు మాజీ ఎ మ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఇంటి వద్ద కోలాహలం నెలకొంది. రాప్తాడు నియోజకవర్గంతోపాటు వివధ ప్రాంతాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు, ఉద్యోగులు భారీగా చేరుకోవడంతో సందడి సందడి నెలకొంది. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి, తోపుదుర్తి చంద్రశేఖర్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరికి మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, న్యూ ఇయర్ విషెస్ తెలియజేశారు. ఈ ఏడాదిలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆకాంక్షించారు.

# అనంతకు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ





అనంతకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న వైకాపా నాయకులు

అనంతపురం సిటీ, జనవరి 1 ప్రభాతవార్త

వైసీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువెత్తింది. అనంత వెంకటరామిరెడ్డి నివాసంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున అనంతకు శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా పలువురు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతలు, ప్రముఖులు సైతం పెద్ద ఎత్తున తరలి వచ్చి అనంత వెంకటరామిరెడ్డికి బొకేలను, పూల మొక్కలను అందించి శాలువాతో సత్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మ ఆట్లాడుతూ.. కొత్త ఏడాదిలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలతో అనంత వెంకటరామిరెడ్డి నివాసం కిక్కిరిసి పోయింది.

# మహిళా ప్రాధాన్యతగా జె.సి ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు

## - మహిళలతో కలిసి చిందేసిన జె.సి


: స్టెప్పులు వేస్తున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, జనవరి 1 ప్రభాతవార్త

భవిష్యత్తు మహిళా ప్రాధాన్యతను గుర్తిస్తూ మహిళలే ప్రాధాన్యతగా పట్టణంలోని జె.సి పార్కులో మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర చరిత్రలో మహిళలకే ప్రాధాన్యంగా న్యూ ఇయర్ వేడుకలు జరిపిన దాఖలాలు లేనట్లే. విభిన్న రీతిలో రాష్ట్రంలో నూతన సాంప్రదాయానికి వరవడిని సృష్టించేలా జె.సి ప్రభాకర్‌రెడ్డి న్యూ ఇయర్ వేడుకలను నిర్వహించారు. న్యూ ఇయర్ వేడుకలకు మహిళలను మాత్రమే అనుమతించడం హాజరైన మహిళలు తినడానికి తినుబండారాల స్టాళ్లను సైతం ఏర్పాటు చేశారు. పట్టణానికి చెందిన మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. మహిళలతో కలిసి జె.సి ప్రభాకర్‌రెడ్డి చిందేశారు. జె.సి ప్రభాకర్‌రెడ్డితో పాటు ఆయన సతీమణి జె.సి ఉమారెడ్డితో సెల్ఫీలు దిగేందుకు యువతులు ఉత్సాహం చూపారు. అనంతరం కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టిన తాడిపత్రి నియోజకవర్గం ప్రజలకు, అభిమానులకు జె.సి ప్రభా కర్‌రెడ్డి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియచేశారు.

# సమాజ నిర్మాతలైన ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## - ఏపిటిఎఫ్ క్యాలెండర్, డైరీను ఆవిష్కరించిన శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ


క్యాలెండర్, డైరీలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

అనంతపురం న్యూటౌన్, జనవరి 1 ప్రభాతవార్త

నగరంలో ఉపాధ్యాయ భవన్‌లో బుధవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (1938) అనంతపురం జిల్లా శాఖ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, ఎపిటిఎఫ్ జిల్లా వాల్ క్యాలెండర్ దాత సాయి అపోలో డెంటల్ ఆసుపత్రి అధినేత సుబ్బారెడ్డి, ఎపిటిఎఫ్ జిల్లా స్టిక్కర్ క్యాలెండర్ దాత డాక్టర్ రఘువంశీ చైత్రరెడ్డి స్టార్ కిడ్స్ చిల్డ్రన్స్ ఆసుపత్రి, ఫోకస్ ఐ ఆసుపత్రి అధినేత విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ.. సమాజ నిర్మాతలైన గురువులకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గత 80 సంవత్సరాలుగా సమాజ శ్రేయస్సు, విద్యాప్రగతి, ఉపాధ్యాయ సంక్షేమ లక్ష్యా లుగా ఎనలేని సేవ చేసుకున్న ఎపిటిఎఫ్‌కు ఆమె అభినందనలు తెలియజేశారు. మీ అందరి సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో విద్యలో సమూలమైన మార్పుల దిశగా అడుగ లేస్తోంది గత 50 సంవత్సరాలుగా ఉపాధ్యాయులు ఆకాంక్షిస్తున్న డబ్బు, పైరవీలు ప్రభావం లేని బదిలీల నిర్వహణ కోసం నియామకాల ప్రక్రియ కోసం ఓ చట్టం రూపుదిద్దుకుంటుంది. మిమ్మల్ని తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్న అనవసర యాప్‌ల భారం తగ్గించడానికి రాష్ట్రస్థాయి అధికారులు, విద్యాశాఖ మంత్రి నారాలోకేస్ సూచనల మేరకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.వెంటసుబ్బయ్య, రాష్ట్ర కార్యదర్శి రఫీ, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌నాయక్ తదితరులు మాట్డాఉతూ.. గత ఐదు సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పిఎఫ్, ఎపిజియులోన్లు త్వరితగతిన చెల్లించాలని, డిఎ అరియర్స్, పిఆర్‌సి అరియర్స్, ఆర్థిక బకాయిలన్నీ చెల్లించడానికిచర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర కౌన్సిలర్లు, మహిళా సభ్యులు ఫెడరేషన్ మిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని ఎపిటిఎఫ్ 2025 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆనంద బరితంగా కొత్త సంవత్సర వేడుకలు

**మొదటిపేజీ తరువాయి...** అనంత వెంకటరామిరెడ్డి, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఎస్ఆర్ఐటి ఇంజినీరింగ్ అధినేత ఆలూరు సాంబశివారెడ్డి, మాజీ ఎమ్మెల్యే గురునాథరెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, అనంతపురం మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ తోపుదుర్తి కవిత తదితర వైసీపీ నేతల ఇళ్ల వద్ద వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు క్యూ కట్టి నూతన సంవతస్ర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదే విధంగా బిజెపి, సిపిఐ, సిపిఎం పార్టీల నేతలకు కూడా ఆయా పార్టీల అభిమానులు, కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం కూడా మాజీ దేశ ప్రదాని మన్మోహన్ సింగ్ సంతాప దినం ఉండటంతో న్యూ ఇయర్ వేడుకలు అనుకున్న స్థాయిలో జరగలేదు. సంతాప దినాన్ని దృష్టిలో పెట్టుకుని కేక్‌ను కట్ చేయవద్దని జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ ప్రకటించడంతో ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల నివాసాల్లో న్యూ ఇయర్ వేడుకలు పెద్దగా జరగలేదని చెప్పవచ్చు. జిల్లా కలెక్టర్‌కార్యాలయం, ఇతర ప్రభుత్వ శాఖల కార్యాలయాలు మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో గురువారం రోజు న్యూ ఇయర్ వేడుకలను పురస్కరించుకుని సంబంధిత అధికారులకు కింది స్థాయి ఉద్యోగులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసే అవకాశం కనిపిస్తోంది.










# ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని గజమాలతో సన్మానించిన దండు


గజమాలతో ఎమ్మెల్యే బండారు శ్రావణిని సన్మానిస్తున్న దృశ్యం


ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి పూల బొకేను అందిస్తున్న టిడిపి నేతలు

శింగనమల, జనవరి 1 ప్రభాతవార్త

నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, టిడిపి సీనియర్ నాయకురాలు బండారు లీలావతిని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు గజమాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలందరికీ కొత్త సంవత్సరంలో అనుకున్న ప్రతి ఒక్క పని జరగాలని ప్రజలందరూ సంతోషాలతో జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్‌కెనాల్ డిస్ట్రిబ్యూషన్ వైస్ చైర్మన్ చెంద్రాయుడు, దాసరి గంగాధర్, మాజీ జడ్పిటిసి రామకృష్ణ, మాజీ ఎంపి టిసి కుళ్లాయప్ప, గుర్రం లక్ష్మినారాయణ, బాలరాజు, ఏపి నాయీబ్రా హ్మణ సంక్షేమ అభివృద్ధి రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఆదినారాయణ, చిన్న ఆంజినే యులు, చెల్లా నాగరాజు, బండి పరుశురామ్, చలమయ్య, బెస్త నారాయణ స్వామి, కాయల సురేష్ యాదవ్, మల్లికార్జున, దేరంగుల శంకరయ్య, రంగ స్వామి, దండు ప్రకాష్, తరిమెల పుల్లయ్య, శీనానాయక్, నరసింహనాయక్, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అశేష జనవాహిని నడుమ ఎమ్మెల్యే కందికుంట జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, జనవరి 1 ప్రభాతవార్త

తమ అభిమాన నేత ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ జన్మదిన వేడుకలు అశేష జనవాహిణి నడుమ వేడుకగా నిర్వహించారు. బుధవారం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఉదయం 7:30 గం టలకు స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో కార్యకర్తలు, నాయకులు, అధికారులు, స్థానిక ప్రజా ప్రతనిధులతో కలిసి పుష్ప గుచ్చాలు, గజమాలలతో సన్మానం చేసి జన్మదిన, నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. నియోజకవర్గం నుంచి కార్యకర్తలు, నాయ కులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నియోజకవర్గంలోని ప్రజలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎంపి, ఎమ్మెల్యేకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన తెదేపా నాయకులు


సర్పంచు శివరామయ్యకు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ


ఎంపి అంబికా లక్ష్మినారాయణకు శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి నాయకులు

పుట్లూరు. జనవరి 1 ప్రభాతవార్త

నూతన సంవత్సరం సందర్భంగా అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీలకు బుధవారం పుట్లూరు మండల తెదేపా నాయకులు 2025 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెదేపా నాయకులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు అందచేశారు. ఈ ఏడాది ప్రజలందరూ పాడిపంటలతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వుండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కులశేఖర్‌రెడ్డి, కందికాపుల సర్పంచు శివరామయ్య, రవికుమార్‌రెడ్డి, సుబ్బారెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.